# ప్రశాంత జీవితము

(*Peaceful Life*)

—P. ఫిలేమోను

లోకములో నున్న ప్రతి ఒక్కరూ తమ జీవితకాల మంతయు ప్రశాంతముగా గడచిపోవలెననియు, తదనంతరము నిత్య జీవములో దేవునితో కలిసి సంతోషించ వలయుననెడి కోరిక కలిగి యుండును. ఆశతోపాటు కృషికూడ చాలా అవసరమనియు, ప్రయత్నములేకుండా ఏమియు సాధించలేమనియు బైబిలు బోధించుచున్నది. ఒక ఆటలో నైపుణ్యము సంపాదించాలంటే దానికొరకెంతో ప్రయాస పడితేనే గాని దానిని పొందలేము. ఆ ప్రకారముగానే జీవమును ప్రేమించి మంచి దినములు చూడగోరువాడు చెడ్డదానిని పలుకకుండ తన నాలుకను, కపటపుమాటలు చెప్పకుండ తన పెదవులను కాచుకొనవలెను. అతడు కీడునుండి తొలగి మేలు చేయవలెను. సమాధానమును వెదకి దానిని వెంటాడవలెను. ప్రభువు కన్నులు నీతిమంతులమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనలపైపునను ఉన్నవిగాని ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది అని భక్తుడైన పేతురు చెప్పెను (1 పేతురు 3:10-12).

మనము అనేకసార్లు వ్యర్థమైన మాటలు పలుకుచు దేవుని ఉగ్రతకు గురి యగుచున్నాము. జీవితములో నెమ్మదిలేక యుంటున్నాము. దానికంతటికి కారణము మన నోరే. ఎవడైనను నోటికి కళ్ళెము పెట్టుకొనక తన హృదయమును మోసపరచుకొనుచు భక్తి గలవాడనని అనుకొనిన యెడల వాని భక్తి వ్యర్థమే అని భక్తుడైన యాకోబు చెప్పెను (యాకోబు 1:26). అపును మన మన్ని విషయము లలో జాగ్రత్తగా యుండవచ్చు. అయితే నోటిని స్వాధీనములో

ఉంచుకొనకపోతే అది అంతయు వ్యర్థము. ఆలాగుననే నాలుకకూడ చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును. కొంచెము నిప్పు ఎంతో విస్తారమైన అడవిని తగులబెట్టును. నాలుక అగ్నియే, నాలుక మన అవయవములలో ఉంచబడిన పాపప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయుచు ప్రకృతి చక్రమునకు చిచ్చు పెట్టును. అది నరకముచేత చిచ్చు పెట్టబడును (యాకోబు 3:5-6). నాలుకను వశముచేయుట మన కసాధ్యమని తలంచవచ్చును కాని దేవునికి సమస్తము సాధ్యము (మత్తయి 19:26). నీయెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను అని దావీదు కీర్తనల గ్రంథమందు చెప్పెను (కీర్త 119:11). తననోరు కాచుకొనువాడు తన్ను కాపాడుకొనును. ఊరుకొనక మాటలాడు వాడు తనకు నాశనము తెచ్చుకొనును (సామె. 13:3), మాట్లాడుటను గూర్చి ప్రసంగి యిట్లు చెప్పుచున్నాడు : నీ దేహమును శిక్షకు లోపరచునంత పని నీ నోటివలన జరుగనియ్యకుము. అది పొరపాటు చేత జరిగెనని దూత యెదుట చెప్పకుము; నీ మాటలవలన దేవునికి కోపము పుట్టించి నీవేల నీ కష్టమును వ్యర్థపరచుకొందువు (ప్రసంగి 5:5). మనము మాట్లాడు ప్రతి మాట ఆలోచించి మాటలాడవలయును. లేనిచో అనేక సమస్యలు ఎదురగును. ఎందుకనగా. జీవమరణములు నాలుక వశము. దానియందు ప్రీతిపడువారు దాని ఫలం తిందురు (సామె 18:21). అనేక విషయములలో మనమందరము తప్పిపోవుచున్నాము. ఎవడైనను మాటయందు తప్పని యెడల అట్టివాడు లోపము లేనివాడై తన సర్వ శరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగలవాడగును (యాకోబు 3:2). చెప్పేది ఒకటి చేసేది మరొకటిగా యుండకూడదు. అటువంటివారు దేవుని చిత్తమును సంపూర్తిచేయజాలరు. నీతిమంతుడుగా తీర్చబడగోరువాడు ప్రమాణము చేయగా నష్టము కలిగినను మాట తప్పడు (కీర్త 15 : 4). కృతజ్ఞతావచనమే

మీరుచ్చరింపవలెను గాని మీరు బూతులైనను, పోకిరిమాటలైనను, సరసోక్తులైనను ఉచ్చరింపకూడదు. ఇవి మీకు తగవు అని అపొస్తలుడైన పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీ 5:4). అవునంటే అవును. కాదంటే కాదు అని మాత్రమే మనము చెప్పవలయునుగాని వ్యర్థమైన మాటలు మన నోటికి రానీయకూడదు. వాటి పేరెత్తకూడదు. ఇహపరసుఖములు పొందగోరువారు నోరు విషయములో మాత్రమే గాకుండా ఇంకను కొన్నిటిలో జాగ్రత్తగా యుండవలయునని అపొస్తలుడైన పేతురు సెలవిచ్చెను. కీడునుండి తొలగి మేలు చేయవలయును (1 పేతురు 3:11). సాధ్యమైనంత వరకు ఇతరులకు మనవలన ఏ విధమైన కీడు కలుగకుండ చూచుకోవలయును. ఎందుకనగా ఆశీర్వాదమునకు వారసులవుటకు మీరు పిలువబడితిరి గనుక కీడుకు ప్రతి కీడైనను, దూషణకు ప్రతి దూషణయైనను చేయక దీవించుడి. ప్రభువైన యేసు ఆప్రకారము చేసెను. కావున క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సును మీరును కలిగి యుండుడి అని ఫిలిప్పీ 2:5 లో భక్తుడైన పౌలు చెప్పెను. కావున అందరితో సమాధానమును, పరిశుద్ధతయు కలిగి యుండుటకు ప్రయత్నించుడి. పరిశుద్ధత లేకుండ ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీ 12:14). నేను పరిశుద్ధుడనై యున్నాను గనుక మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడి యున్నది (1 పేతురు 1:16). మన మీరీతిగా జీవించిన యెడల ఇహమందు నూరురెట్లు దీవెనలును పరమందు నిత్యజీవమును పొందునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను (మార్కు 10:30).

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.